RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

సంపుటి : 2  సంచిక : 48  ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్  మంగళవారం 11 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/-  ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 11 Februry 2025 PAGES : 8 PRICE : 5/-

1St Year Happy Work Anniversary.

Good for Health

Best for Readers

THE POWER OF RK PEN



## 'లడ్డూ' వివాదంలో
# అందుకే అరెస్టులు

**వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు**

**'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు**

**రాజకీయంగా లబ్ది పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు.**

**లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు**

**తిరుమల లడ్డూకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది.**

**గుంటూరు**

తిరుమల లడ్డూపై ఆరోపణలు చేసి చంద్రబాబు ఇరుక్కుపోయారని వైఎస్సార్సీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ఈ విషయమై సోమవారం(ఫిబ్రవరి10) అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. 'తిరుపతి లడ్డూ వ్యవహారం నుంచి బయటపడడానికి బాబు ప్రయ యత్నిస్తున్నారు. రాజకీయంగా లబ్ధి పొందడానికే చంద్రబాబు తిరుపతి లడ్డూపై ఆరోపణలు చేశారు. లడ్డూలో జంతువుల కొవ్వు ఉందని అబద్ధం చెప్పారు. తిరుమల లడ్డూకు - మిగతా3లో

## బ్యాంకులు, ప్రభుత్వం కలిసి
# పనిచేయాలి

- స్వర్ణాంధ్ర విజన్-2047లక్ష్యం
- వైసీపీ ప్రభుత్వ అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇవ్వాలి
- రైతుల ఆత్మహత్యలు కనిపించకూడదు
- స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి
- ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- హాజరైన బ్యాంకర్లు, పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు
- అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుంది



**అమరావతి**

గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అక్రమాలపై విచారణ చేస్తున్న దర్యాప్తు సంస్థలకు బ్యాంకులు సమాచారం ఇచ్చి సహకరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్యాంకర్లకు సూచించారు. సచివాలయంలో సోమవారం నిర్వహించిన ఎస్ఎల్‌బీసీ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. స్వర్ణాంధ్ర విజన్-2047 ప్రయాణంలో బ్యాంకులు భాగస్వాములు కావాలి. 10 సూత్రాల అమలుతో విజన్ కలను నిజం చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నామని సిఎం అన్నారు. 15 శాతం వద్ధిరేటు సాధనే లక్ష్యంగా పెట్టుకున్నామని...వీటిలో కీలకమైన ప్రాథమిక రంగానికి బ్యాంకుల సహకారం ఎంతో అవసరమం. అర్హతలు ఉన్న రైతులు రుణం కోసం బ్యాంకుకు వచ్చిన 15 నిముషాల్లోనే రుణం ఇచ్చే పరిస్థితి రావాలి. అలాగే ప్రతి కుటుంబంలో రెండు మూడు పశువులు లేదా కొన్ని జీవాలు ఉంటే మంచి ఆదాయం వస్తుందని....డైరీ రంగాన్ని పోత్సహించడం తమ విధానమని సీఎం అన్నారు. పంజాబ్ వంటి రాష్ట్రంలో విపరీతంగా పురుగుమందుల వాడకం వల్ల క్యాన్సర్ బాధితులు పెరిగి వైద్యం కోసం ఢిల్లీ బాటపడుతున్నారని అన్నారు. ప్రకతి సాగుతోనే వీటికి పరిష్కారం చూపగలం హార్టికల్చర్ సాగుతో పాటు ప్రకతి వ్యవసాయానికి బ్యాంకులు మద్దతుగా నిలవాలి. రాష్ట్రంలో రైతుల ఆత్మహత్య మాటే వినిపించకూడదని అన్నారు. రైతుల ఆత్మహత్యల నివారణకు అవసరమైన - మిగతా3లో

## 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు
# శిక్షణ తరగతులు

**జగన్ అసెంబ్లీ రూల్స్ తెలుసుకుంటే బాగుంటుంది**

**వైసీపీ నేతలు మాటలు వింతగా ఉన్నాయి**

- ఫిబ్రవరి 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు
- ఢిల్లీలో అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామ ప్రెస్ మీట్
- 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే జగన్ పై చర్యలు తీసుకునే అవకాశం ఉందన్న అయ్యన్న
- లాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు




**న్యూఢిల్లీ**

ఈ నెల 24 నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాలకు ముందు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించన్నారు. ఈ కార్యక్రమానికి రావాలంటూ ఇవాళ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు... లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను ఆహ్వానించారు. అనంతరం ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఎమ్మెల్యేకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నమని.. వాటికి హాజరు కావాలని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాను కోరామని.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారని స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు తెలిపారు. సోమవారం న్యూఢిల్లీలో ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజుతో కలిసి స్పీకర్ - మిగతా3లో



## ఈ దాడిని
# తీవ్రంగా ఖండిస్తున్నా

**అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యా**

**చిలుకూరు అర్చకుడిపై దాడి.. పవన్ కల్యాణ్ సీరియస్**

**రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలి**

**అమరావతి**

చిలుకూరులోని ప్రసిద్ధ బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై ఒక మూక దాడి చేసిందని తెలిసి తీవ్ర ఆవేదనకు లోనయ్యానని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. దురదృష్టకరమైన ఘటన ఇదని... ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని చెప్పారు. ఈ దాడిని ఒక వ్యక్తిపై చేసినట్లుగా కాకుండా- ధర్మ పరిరక్షణపై చోటు చేసుకున్న దాడిగా భావించాలని అన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు. కొన్ని దశాబ్దాలుగా రంగరాజన్ ధర్మ పరిరక్షణకు, ఆలయాల వారసత్వ సంప్రదాయాలు, పవిత్రతను కాపాడేందుకు తపిస్తున్నారు, పోరాటం చేస్తున్నారని పవన్ కల్యాణ్ తెలిపారు. - మిగతా3లో

## అమెరికా బాటలోనే బ్రిటన్



- అక్రమ వలసదారులకు యూకే కొరడా..
- పార్లమెంటులో కొత్త బిల్లు!
- బ్రిటన్ కూడా అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపుతోంది
- వ్యాపార సంస్థలపై ఇటీవల కాలంలో నిర్వహించిన రెయిడ్‌లు విజయవంతం అయ్యాయని అక్కడి ప్రభుత్వం తాజాగా వెల్లడి
- వలసలకు అడ్డుకట్ట వేసేలా ఈ చట్టంలో అనేక కఠిన నిబంధనలు



## ప్రపంచంలో అతిపెద్ద
# ట్రాఫిక్ జామ్

- 300 కిలోమీటర్ల మేర నిలిచిన వాహనాలు
- ప్రయాగ్ రాజ్ వెళ్లే హైవేపై మొత్తం నిలిచిపోయిన వాహనాలే!
- ముందుకు వెళ్లలేక, వెనక్కి రాలేక రోడ్డుపైనే నిలిచిన జనం
- సంగం రైల్వే స్టేషన్ మూసివేసిన అధికారులు

# మణిపూర్‌లో కొత్త పొత్తు!

- ఇలా రాజీనామా చేశారో లేదో.. మళ్లీ జత కట్టేశారు..!
- ఎన్పీపీ బీజేపీతో జత కట్టడానికి సై అంటోంది.
- మూడు నెలలుగా అక్కడ అధికార బీజేపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఎన్పీపీ..
- బీరెన్ సింగ్ రాజీనామాతో మళ్లీ తమ పొత్తును కొనసాగిస్తామంటోంది.
- మణిపూర్‌లో చెలరేగిన హింస అరికట్టడంలో బీరెన్ సింగ్ విఫలమయ్యారనే ఆరోపణలు



# ‘లడ్డూ’ వివాదంలో అందుకే అరెస్టులు

-మొదటిపేజీ తరువాయి

ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉంది. తిరుమల లడ్డూల తయారీకి నెయ్యి సరఫరాకు ఒక పద్ధతి ఉంది. ఏఆర్ డెయిరీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాకే నెయ్యి సరఫరా ప్రారంభించారు. టెస్టుల్లో ఫెయిలైన ట్యాంకర్లను వెనక్కి పంపుతారు. వైఎస్ జగన్‌హయాంలోనూ ట్యాంకర్లను వెనక్కి పంపారు. దైవాన్ని అడ్డుపెట్టుకుని చంద్రబాబు రాజకీయంగా లబ్ధి పొందాలనుకున్నారు’అని అంబటి రాంబాబు అన్నారు.

తిరుమల లడ్డూ వ్యవహారం నుంచి బయటపడటానికి బాబు యత్నిస్తున్నారు

అంబటి రాంబాబు ఇంకా ఏమన్నారంటే..

చంద్రబాబు నాయుడు అత్యంత దుర్మార్గుడు నీచుడు

పవిత్రమైన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదాన్ని రాజకీయ లబ్ధి కోసం వాడుకున్నాడు

నిబంధనల ప్రకారం వెనుక్కు పంపించిన నెయ్యి పైన అరెస్టులు జరుగుతున్నాయి

చంద్రబాబు నాయుడు చెప్పినట్టు ఎక్కడా స్వామివారి



ప్రసాదాలలో కల్తీ జరగలేదు

చంద్రబాబు నాయుడు ఆరోపణలపై విచారణ జరుగుతోంది

2014 నుంచి 19 వరకు చంద్రబాబు నాయుడు ప్రభుత్వంలో 15 సార్లు నెయ్యి నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని వెనక్కి పంపారు వైఎస్ జగన్ ప్రభుత్వంలో నిబంధనల ప్రకారం 18సార్లు నెయ్యి వెనుక్కు పంపారు చంద్రబాబు నాయుడు అబద్ధాలు చెప్పి ఇరుక్కుపోయాడు కాబట్టే ఇప్పుడు అరెస్టులు జరుగుతున్నాయి

స్వామివారి ప్రసాదంపైన జరగని విషయాన్ని జరిగినట్టు ప్రచారం చేసి చంద్రబాబు నాయుడు ఇరుక్కుపోయాడు

లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు కలిసిందని విష ప్రచారం చేస్తే పవన్ కళ్యాణ్ మెట్లు తుడిచి హంగామా చేశాడు

వాడని నెయ్యిని వాడినట్టు వాటిలో జంతువుల కొవ్వు ఉన్నట్లు చంద్రబాబు నాయుడు ప్రచారం చేశాడు

తిరుమల నెయ్యి కల్తీ అయిందన్న ఆరోపణలు ఆధారాలు లేవు

చంద్రబాబు పాలనలోనే ఏఆర్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నెయ్యి పంపిణీ చేసింది

చిరంజీవి రాజకీయాలకు పనికొచ్చే వ్యక్తి కాదు

ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో కలిపినట్లే జనసేనను బీజేపీలో కలుపుతారా

చిరంజీవి మాటలు వింటే అదే అర్థమవుతోంది

ప్రజారాజ్యం రూపాంతం చెంది జనసేన అయిందన్న చిరంజీవి మాటల వెనుక బీజేపీలో జనసేనను కలుపుతారు

# 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు

-మొదటిపేజీ తరువాయి

అయ్యన్నపాత్రుడు విలేకర్లతో మాట్లాడుతూ.. వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ వ్యవహార శైలీపై ఈ సందర్భంగా స్పందించారు.

అసెంబ్లీకి హాజరుకావాలంటూ తాను స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టిన సమయంలో ఆయనకు సూచించానని చెప్పారు. కానీ ఆయన అసెంబ్లీకి రాకుండా.. తన ప్యాలెస్‌లో కూర్చొని మాట్లాడుతోన్నారన్నారు. అంతేకాదు.. అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడికి ప్రసంగించడానికి ఎంత సమయం ఇస్తున్నారో.. తనకు అంత సమయం ఇవ్వాలని వైఎస్ జగన్ అంటున్నారని ఇదేమి విచిత్రమంటూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వ్యంగ్యంగా ప్రశ్నించారు.

జగన్ అసెంబ్లీ నియమ నిబంధనలు తెలుసుకోవాలని హితవు పలికారు. ఎలాంటి అనుమతి లేకుండా 60 రోజులు అసెంబ్లీ రాకుండా ఉంటే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవచ్చని అయ్యన్న వెల్లడించారు. నిర్దిష్ట కారణం వల్ల అసెంబ్లీకి రాలేకపోతున్నాను అంటూ స్పీకర్ కు లేఖ ఇవ్వాలని... సభ్యుల లేఖలో సహేతుక కారణం ఉంటే స్పీకర్ అనుమతి ఇస్తారని వివరించారు. సభకు రాని సభ్యులు వ్యక్తిగతంగా లేఖలు ఇవ్వాల్సి ఉంటుందని అన్నారు. అలాగని, అసెంబ్లీ హాజరు జాబితాలో నకిలీ సంతకాలు పెట్టేందుకు కుదరదని స్పష్టం చేశారు. వైసీపీలో మిగతా ఎమ్మెల్యేలకు జగన్ మాట్లాడే అవకాశం ఇవ్వాలని, వారి నియోజకవర్గాల సమస్యలను చెప్పుకునే అవకాశం ఇవ్వాలని అయ్యన్న సూచించారు. సభకు వచ్చి సమస్యలపై మాట్లాడాలని జగన్ ను, వైసీపీ నేతలను కోరుతున్నానని తెలిపారు.

ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు నిర్వహించాలని తాము నిర్ణయించామన్నారు. అయితే ఈ లోపే ఎమ్మెల్యేలకు విజయవాడలో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్రంలో గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 174 మందిలో 84 మంది తొలిసారి ఎమ్మెల్యేలుగా ఎన్నికై... అసెంబ్లీలో అడుగు పెట్టారని తెలిపారు. ఈ నేపథ్యంలో వారందరికీ చట్ట సభల్లో ఎలా వ్యవహరించాలనే అంశంపై శిక్షణ ఇస్తే బావుంటుందని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు తాము వివరించామని చెప్పారు. వీటిని రెండు రోజుల పాటు.. అంటే ఫిబ్రవరి 22, 23వ తేదీల్లో నిర్వహిస్తామన్నారు. వీటికి లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాతోపాటు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడుని ఆహ్వానించామని వారు వెల్లడించారు.

గత ప్రభుత్వ హయాంలో ఐదేళ్లలో కేవలం 61 రోజులు మాత్రమే అసెంబ్లీ సమావేశాలు జరిగాయన్నారు. ఏడాదికి కనీసం..75 రోజులపాటు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని తాము భావిస్తున్నామన్నారు. అప్పుడే శాసన సభ్యులు.. అసెంబ్లీలో ప్రజాసమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే తాము తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయంలో.. నాటి ముఖ్యమంత్రి ఎన్టీఆర్.. హైదరాబాద్ నగర శివారులోని గండిపేట వద్ద 7 రోజుల పాటు ఎమ్మెల్యేలకు శిక్షణ తరగతులు నిర్వహించారని ఈ సందర్భంగా స్పీకర్ సిహెచ్ అయ్యన్న పాత్రుడు గుర్తు చేసుకున్నారు.

మరోవైపు.. గత అసెంబ్లీ సమావేశాల్లో వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు విచక్షణ రహితంగా మాట్లాడారు. అంతేకాదు వివిధ సభలు, సమావేశాల్లో సైతం వారు పరుష పదాలను తరచూ వినియోగించేవారు. అలాంటి పరిస్థితుల్లో ప్రజా ప్రతినిధులుగా ఎన్నికై.. శాసన సభ, శాసన మండలిలో అడుగు పెట్టేవారు.. ఎంత హుందాగా ఉండాలి, ప్రజా సమస్యలపై సభలో ఏ విధంగా స్పందించాలి తదితర అంశాలను ఈ శిక్షణ తరగతుల్లో వివరించనున్నారు. ఇక గత ఎన్నికల్లో వైసీపీలో కేవలం 11 మంది ఎమ్మెల్యేలు మాత్రమే విజయం సాధించారు. అయితే తనకు ప్రతిపక్ష నాయకుడి హోదా కేటాయించాలంటూ వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్..స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. ఎమ్మెల్యేల సంఖ్య బలం లేకుంటే.. ఆ హోదా కేటాయించడం కుదరదని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో తనకు ప్రతిపక్ష హోదా కేటాయించాలంటూ ఏపీ హైకోర్టును వైఎస్ జగన్ ఆశ్రయించారు. ఇటువంటి పరిస్థితుల్లో వైఎస్ జగన్‌తోపాటు మిగిలిన 10 మంది ఆ పార్టీ ఎమ్మెల్యేలు.. ఈ శిక్షణ తరగతులకు హాజరవుతారా? లేదా అనేది మరికొద్ది రోజుల్లో స్పష్టమయ్యే అవకాశముంది.

# ప్రతి ఒక్కరికి డిజీ లాకర్

**విజయవాడ :** డిజిటల్ సేవలపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. కేంద్రీకృత డేటా సిస్టమ్ ద్వారా పౌరులకు అత్యుత్తమమైన సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ లోనే ముఖ్యమైన డాక్యుమెంట్లను పొందేలా చర్యలు తీసుకుంటోంది. మరిన్ని ప్రభుత్వ సేవలను డిజిటలైజ్ చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు డేటా వ్యవస్థను ఏర్పాటు చేయనుంది. పౌరులకు ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏపీ ప్రభుత్వం వేగంగా ముందుకెళ్లే పనిలో పడింది. ఇప్పటికే వాట్సాప్ ద్వారా పౌర సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇందుకు అనుబంధంగా మరిన్ని సేవలను అందించాలని యోచిస్తోంది. మొబైల్ ఫోన్లలోనే ముఖ్యమైన పత్రాలను పొందేలా సరికొత్త వ్యవస్థ తీసుకురావాలని నిర్ణయించింది. ముఖ్యమైన ధ్రువపత్రాలు మొబైల్ ఫోన్‌లోనే జారీ చేసేలా ప్రభుత్వం చర్యలు చేపట్టనుంది. ఇందుకోసం ప్రతి పౌరుడికి డిజిలాకర్ సదుపాయం కల్పించాలని యోచిస్తోంది. ఇందుకోసం అన్ని విభాగాలను ఒకే వేదికపై తీసుకువచ్చేలా కేంద్రీకృత డేటా వ్యవస్థను రూపొందించేలా కసరత్తు మొదలుపెట్టింది. విద్యార్హతలు, కుల, ఆదాయ, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో సహా అన్ని డాక్యుమెంట్లను మొబైల్ ఫోన్ లోనే అందుబాటులో ఉంచుతామని రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి భాస్కర్ కాటమనేని ఓ ప్రకటనలో తెలిపారు.”సమీప భవిష్యత్తులో పౌరులు తమకు సంబంధించిన ఎలాంటి డాక్యుమెంట్లను భౌతికంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు. బదులుగా, వారి డాక్యుమెంట్లన్నీ వారి మొబైల్ ఫోన్లలో డిజిటల్ రూపంలో లభిస్తాయి” అని కాటమనేని చెప్పారురాష్ట్ర ఐటీ శాఖ పరిధిలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)? ప్రభుత్వంలోని అన్ని శాఖల డేటాను ఏకీకృతం చేయడానికి పెద్ద “డేటా లేక్” ను ఏర్పాటు చేస్తోందని కాటమనేని భాస్కర్ చెప్పారు. “ప్రస్తుతం ప్రభుత్వంలో కేంద్రీకృత డేటా వ్యవస్థ



లేదు. అనేక శాఖల వద్ద డేటా ఉన్నప్పటికీ? అది ఇంకా ఏకీకృతం కాలేదు” అని ఆయన పేర్కొన్నారు. పౌరులకు వివిధ సేవలను అందించడంలో మొదటి దశలో? ప్రభుత్వం ఇటీవల మెటా సహాయంతో వాట్సాప్ గవర్నెన్స్ ను ప్రారంభించింది. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 163 సేవలు అందుబాటులో ఉన్నాయని, భవిష్యత్తులో పౌరులకు అవసరమైన అన్ని సేవలు, వివిధ ధ్రువీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారానే అందుబాటులోకి వస్తాయని భాస్కర్ వివరించారు. తదుపరి దశలో పౌరులు వారి ధృవీకరణ పత్రాలను డిజిలాకర్లలో భద్రపరిచే సదుపాయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భాస్కర్ తెలిపారు. డాక్యుమెంట్లను పొందడానికి వారు వాట్సాప్ ద్వారా చెల్లింపులు చేయవచ్చన్నారు. సురక్షితంగా వీటిని పొందే అవకాశం ఉంటుందన్నారు. ఈ సేవలను సమర్థవంతంగా అందించడానికి? శాఖల మధ్య వేగవంతమైన డేటా ఇంటిగ్రేషన్ కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. వాట్సాప్ ద్వారా పౌరులకు మూడు ప్రధాన సేవలను అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని చెప్పుకొచ్చారు. ప్రతి శాఖకు రెండు రోజుల్లో చీఫ్ డేటా టెక్నికల్ ఆఫీసర్ (సీడీటీవో)ను నియమించాలని ఐటీ కార్యదర్శి భాస్కర్ కాటంనేని కోరారు. ఆర్టీజీఎస్ డేటా లేక్ ద్వారా శాఖల వారీగా డేటాను పంచుకునే ప్రక్రియను వారంలోగా పూర్తి చేయాలని

## టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తలోదారి

**విశాఖపట్టణం :** ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల (విశాఖపట్నం, విజయనగం, శ్రీకాకుళం) ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల వేడి.. రోజు రోజుకు పెరుగుతోంది. అయితే రాజకీయ పార్టీలు డైరెక్ట్‌గా పోటీ చేయటం లేదు. కానీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించాయి. అధికార టీడీపీ, బీజేపీలు అభ్యర్థులకు మద్దతు ప్రకటించగా, వైసీపీ, జనసేన మాత్రం ఇంకా ఎటువంటి ప్రకటన చేయలేదు. టీడీపీ, బీజేపీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడంతో.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాజకీయ వేడి మొదలైంది. ఈ ఎన్నికల్లో కూటమి నేతల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పార్టీలకు సంబంధం లేకుండా జరిగే ఈ ఎన్నికల్లో.. టీడీపీ, బీజేపీ చెరో అభ్యర్థికి మద్దతు ప్రకటించాయి. దీంతో కూటమి శ్రేణుల్లో అయోమయం నెలకొంది. ఏపీటీఎఫ్‌కు చెందిన పాకలపాటి రఘువర్మ నామినేషన్ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి పాల్గొన్నారు. కూటమి పార్టీలన్నీ రఘువర్మకు మద్దతుగా ఉన్నాయని ఆయన మీడియాకు తెలిపారు. ఆయనను గెలుపించడానికి టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. టీడీపీ ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటనకు విరుద్ధంగా.. బీజేపీ మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మరో అభ్యర్థికి మద్దతు ఉంటుందని ప్రకటించారు. పీఆర్‌టీయూకు చెందిన గాదె శ్రీనివాసులనాయుడుకు బీజేపీ మద్దతు ప్రకటించింది. మాధవ్ ఒక అడుగు ముందుకేసి.. ఉపాధ్యాయ సంఘాల నేతలతో, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. తమ మద్దతు గాదె శ్రీనివాసులనాయుడికే ఉంటుందని తేల్చి చెప్పారు. ఆయన విజయానికి ఉత్తరాంధ్రలోని అన్ని జిల్లాల్లో సమావేశాలు నిర్వహిస్తామని ప్రకటించారు. పాకలపాటి రఘువర్మకు కూటమి పార్టీల మద్దతు ఉందని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి ప్రకటించడాన్ని మాధవ్ ఖండించారు. దీనిపై కూటమి ప్రభుత్వం ఎలాంటి ఆలోచన చేయలేదని ఆయన స్పష్టం చేశారు. దీంతో కూటమిలో ఎమ్మెల్సీ ఎన్నికలు చిచ్చు పెట్టాయని పలువురు అభిప్రాయ పడుతున్నారు. టీడీపీ, బీజేపీ తలోదారి ఎంచుకోవడంతో ఎటువైపు ఉండాలో తేల్చుకోలేని పరిస్థితుల్లో జనసేన ఉందని రాజకీయ నేతలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిపక్ష వైసీపీ ఎవరికి మద్దతు ఇస్తుందోనని ఉత్కంఠ నెలకొంది. ఎందుకంటే ఇప్పటి వరకు ఆ పార్టీ ప్రత్యక్షంగాని, పరోక్షంగా ఏ అభ్యర్థికి మద్దతు ప్రకటించలేదు. వైసీపీ ఎవరికీ ప్రత్యక్షంగా ప్రకటించకపోవచ్చని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. పరోక్షంగా ఎవరికో ఒకరికి మద్దతు ఇస్తుందని పేర్కొన్నాయి

## బ్యాంకులు, ప్రభుత్వం కలిసి పనిచేయాలి

-మొదటిపేజీ తరువాయి

మార్గాన్ని అన్వేషిస్తున్నామని తెలిపారు. చనిపోయిన తర్వాత ఇచ్చే పరిహారం కంటే ఆత్మహత్యల నివారణకు ప్రభుత్వం, బ్యాంకర్లు ఏం చేయాలనేదానిపై ప్రత్యేకంగా మేధోమథనం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇకపోతే ఎంఎస్ఎంఈలకు రుణాలను కేంద్రం సరళతరం చేసిందని, బ్యాంకులు ఈ విషయంలో మరింత చొరవ చూపాలని సీఎం అన్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద ఈ ఏడాది 20 లక్షల కుటుంబాలకు సోలార్ విద్యుత్ అందిచాలని లక్ష్యం విధించుకున్నామన్నారు గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలపై దర్యాప్తు సంస్థలకు సహకరించాలని బ్యాంకర్లను కోరారు. రాష్ట్రంలో రైతుల సంక్షేమం కోసం పనిచేసేందుకు ప్రభుత్వంతో బ్యాంకులు చేయి కలపాలని సూచించారు.

అగ్రికల్చర్ స్థానంలో హార్టికల్చర్ ప్రముఖ పాత్ర పోషించనుందని... హార్టీకల్చర్, ప్రకృతి వ్యవసాయ రంగాలకు బ్యాంకులు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా, బ్యాంకులు విజన్-2047కి అండగా నిలవాలని కోరారు.

## ఈ దాడిని తీవ్రంగా ఖండిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

రామరాజ్యం అనే సంస్థ సభ్యులమని చెప్పి వెళ్లిన ఒక మూక రంగరాజన్‌పై దాడి చేయడం వెనుక ఉన్న కారణాలు ఏమిటో పోలీసులు నిగ్గు తేల్చాలని చెప్పారు. ఆ మూకను నడిపిస్తున్నది ఎవరో గుర్తించి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ దాడిని తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని అన్నారు. సనాతన ధర్మ పరిరక్షణ కోసం విలువైన సూచనలను రంగరాజన్ తనకు అందించారని తెలిపారు. “టెంపుల్ మూమెంట్ ” అనే కార్యక్రమం ఏ దశలో ప్రారంభించాల్సి వచ్చిందో రంగరాజన్ తెలిపారని అన్నారు. హిందూ ఆలయాల నిర్వహణ, ధర్మ పరిరక్షణపై ఆయన ఎంతో తపన పడుతున్నారని చెప్పారు. రంగరాజన్‌పై చోటు చేసుకున్న దాడిని ప్రతి ఒక్కరం ఖండించాలని అన్నారు. చిలుకూరు వెళ్లి రంగరాజన్‌ని పరామర్శించి, అండగా ఉండాలని జనసేన పార్టీ తెలంగాణ విభాగానికి ఆదేశించారు. ఈ మేరకు రంగరాజన్‌కు భరోసా ఇవ్వాలని పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు.

## దేశంలోనే అతి పెద్ద స్కామ్ మార్గదర్శి స్కామ్: మిథున్ రెడ్డి

**మార్గదర్శి స్కామ్ పై ఇంతవరకు చర్యలు తీసుకోలేదన్న మిథున్ రెడ్డి**

**రూ. 2,600 కోట్లు డిపాజిట్లుగా సేకరించారన్న వైసీపీ ఎంపీ**

**ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా వసూళ్లు చేశారని వ్యాఖ్య**

మార్గదర్శి చిట్ ఫండ్స్ పై చర్యలు తీసుకోవాలని వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి డిమాండ్ చేశారు. దేశంలో జరిగిన స్కామ్ లలో మార్గదర్శి స్కామ్ అతి పెద్దదని చెప్పారు. లోక్ సభలో బడ్జెట్ పై చర్చలో భాగంగా మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇంత పెద్ద స్కామ్ జరిగినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని మిథున్ రెడ్డి అన్నారు. మార్గదర్శి అక్రమాలపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రూ. 2,600 కోట్లు డిపాజిట్లుగా సేకరిస్తే... ఈడీ ఏం చేస్తోందని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఆర్బీఐ నిబంధనలకు విరుద్ధంగా మార్గదర్శి వసూళ్లు చేసిందని చెప్పారు. డిపాజిటర్లకు న్యాయం జరగాలని అన్నారు. విద్య, వైద్యంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తును తగ్గించవద్దని విన్నవించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. వాల్తేర్ డివిజన్ ను విశాఖ జోన్ లోనే ఉంచాలని కోరారు.

## సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల లేఖ.. ఎందుకంటే..?

**విజయవాడ :** కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా నగర ప్రజలకు చేసిన సేవలకు గుర్తుగా విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి ఆయన పేరు పెట్టాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విజ్ఞప్తి చేశారు. ఈ రహదారికి ఆయన పేరు పెట్టాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన తాము కోరుతున్నామన్నారు. అందుకోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబును ఆమె కోరారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు వైఎస్ షర్మిల సోమవారం లేఖ రాశారు.ల వంగవీటి మోహన్ రంగా ప్రజలకు చేసిన సేవలు అనిర్వచనీయమని వైఎస్ షర్మిల అభివర్ణించారు. సామాజిక న్యాయంపై దృష్టి సారించి.. అణగారిన వర్గాల సంక్షేమం కోసం ఆయన వాదించారని ఆమె పేర్కొన్నారు. భూమి లేని వారికి భూ పంపిణీ చేసి.. ప్రజల గుండెల్లో రంగా చిరస్మరణీయమైన ముద్ర వేసుకున్న మహోన్నత వ్యక్తి వంగవీటి మోహన రంగా అని వైఎస్ షర్మిల అభివర్ణించారు. ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ విజయవాడ పశ్చిమ బైపాస్ జాతీయ రహదారికి “వంగవీటి మోహన రంగా బైపాస్ జాతీయ రహదారిగా పేరు పెట్టాలన్నారు. అందుకు సంబంధించిన ప్రతిపాదనలు కేంద్రానికి పంపాలంటూ సీఎం చంద్రబాబును రాసిన లేఖలో ఆమెను కోరారు. గుంటూరు జిల్లా కాజా టోల్ గేట్ నుంచి గన్నవరం సమీపంలోని చిన్న అవుటుపల్లి వరకు..ఈ జాతీయ రహదారిని నిర్మించారన్నారు. సుమారు 47.8 కిలోమీటర్ల మేర దూరమున్న ఈ విజయవాడ పశ్చిమ జాతీయ బైపాస్ రహదారి పూర్తి కావడం చాలా సంతోషంగా ఉందని చెప్పారు. ఈ ఆరు వరుసల జాతీయ రహదారి కారణంగా విజయవాడ వాసులకు ట్రాఫిక్ కష్టాలు కొంత మేర గట్టెక్కుతాయని ఈ సందర్భంగా వైఎస్ షర్మిల ఆశాభావం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి అయిన తర్వాత..అటు గుంటూరు నుంచి విజయవాడ వరకు భారీగా ట్రాఫిక్ ఏర్పడుతోంది. అదీకాక కోల్‌కతా, చెన్నై జాతీయ రహదారి కూడా కావడంతో.. భారీ వాహనాలు సైతం విజయవాడ మహానగరం మీదగా వెళ్లాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అలాంటి వేళ.. గుంటూరు జిల్లాలోని మంగళగిరి సమీపంలోని కాజా నుంచి గన్నవరం సమీపంలోని పెద్ద అవుటుపల్లి వరకు ఆరు లైన్లతో జాతీయ రహదారిని నిర్మించారు. దీని వల్ల విజయవాడ మహానగరంలో ట్రాఫిక్ సమస్య దాదాపుగా కనుమరుగుకానుంది. ఇక ఈ జాతీయ రహదారి మరికొద్ది రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి రానుంది. అలాంటి సమయంలో.. ఈ రహదారికి వంగవీటి మోహన్ రంగా పేరు పెట్టాలని సీఎం చంద్రబాబుకు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల కోరారు.

## కిరణ్ రాయల్ కు జనసేన షాక్

**తిరుపతి :** తిరుపతి జనసేన ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ పై గత కొన్ని రోజులుగా పలు ఆరోపణలు వచ్చాయి. కిరణ్ రాయల్ పై వ్యక్తిగత ఆరోపణల నేపథ్యంలో జనసేన అధిష్టానం స్పందించింది. ఈ ఆరోపణలపై క్షుణ్ణమైన విచారణ జరిపి నిర్ణయం తీసుకునే వరకు కిరణ్ రాయల్ ను పార్టీ కార్యక్రమాల నుంచి దూరం ఉండాలని జనసేన పార్టీ ఆదేశించింది. కొన్ని రోజులుగా కిరణ్ రాయల్ మీద మీడియాలో చోటు చేసుకున్న ఆరోపణలపై క్షుణ్ణమైన పరిశీలన చేయాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కాన్ ఫ్లిక్ట్ కమిటీని ఆదేశించారు. అందువల్ల పార్టీ ఆదేశాలు వెలువడే వరకు జనసేన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించింది. ప్రజలకు ఉపయోగపడే విషయాలపై దృష్టి సారించాలని, సమాజానికి ప్రయోజనంలేని వ్యక్తిగతమైన విషయాలను పక్కకు పెట్టాలని జన సైనికులు, వీర మహిళలు, నాయకులకు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని, చట్టం తన పని తాను చేస్తుందని పేర్కొన్నారు. ఈ మేరకు జనసేన కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. గతంలో వైసీపీ నేత రోజా ఫిర్యాదుతో కేసులు పెట్టి తనను అరెస్టు చేసి ఫోన్లు స్వాధీనం చేసుకున్నారని కిరణ్ రాయల్ తెలిపారు. ఆ ఫోన్లలో ఉన్న సమాచారాన్ని చోరీ చేశారని, ఆ డేటాతో ఇప్పుడు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. మహిళను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయానికి భయపడేది లేదని కిరణ్ రాయల్ అన్నారు. తిరుపతిలో జనసేన పార్టీ ఇన్ ఛార్జ్ కిరణ్ రాయల్ ఇంటి వద్ద వైసీపీ మహిళా విభాగం ఆందోళన చేసింది. కిరణ్ రాయల్ ను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆడవాళ్ల జీవితాలతో పరాచకాలు ఆడుతున్న కిరణ్ రాయల్ పై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 10)
యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ, ఎన్టీఆర్ నగర్, బలపాల ఫ్యాక్టరీలో కాలనీ వాసులు గత వారం నుంచి నీళ్లు లేక అల్లాడిపోతున్నారు. దీంతో ఓపిక నసించిన కాలనీవాసులు సోమవారం ఖాళీ బిందెలతో పట్టణంలోని ఆర్ డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద అధికారులతో తమ ఆవేదనను వ్యక్తం చేశారు. అడిగినప్పుడు ట్యాంక్‌ని పంపించి తర్వాత మళ్లీ పట్టించుకోవట్లేదని తమ బాధను తెలియజేశారు. ఇలా ప్రతిసారి నీళ్ల కోసం పనులు మానుకొని కార్యాలయాలు చుట్టూ తిరగాల అని అధికారులను కాలనీవాసులు ప్రశ్నించారు.

# నీళ్ల కోసం ప్రతిసారి కార్యాలయాల చుట్టూ తిరగాలా?

ఇందిరమ్మ కాలనీ సమస్యలు చెబితే పంచాయతీ లిస్టులోనే లేదంటారు. సమస్యను చెబితే మీ కాలనీ మా లిస్టులోనే లేదంటున్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నీటి సమస్య తీవ్రంగా ఉందని పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా వినిపించుకోవడం లేదని కాలనీ వాసులు వాపోయారు. దీంతో స్పందించిన ఆర్ డబ్ల్యుఎస్ ఏఈ పంచాయతి అధికారులతో మాట్లాడి నీళ్ల ట్యాంకర్‌ను ఏర్పాటు చేశారు.

# వెట్టి చాకిరీ నిర్మూలనకు మనందరం కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)
వెట్టి చాకిరీ నిర్మూలనకు మనందరం కృషి చేయాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. వెట్టిచాకిరీ నిర్మూలన దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం విద్యార్థులతో ఒంగోలులో నిర్వహించిన అవగాహన ర్యాలీని, ప్రచార వాహనాన్ని ప్రకాశం భవనం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 1976వ సంవత్సరం ఫ్రిబవరి 9వ తేదీన వెట్టి చాకిరీ నిర్మూలన చట్టం అమలులోనికి వచ్చిందన్నారు. అప్పటి నుంచి ప్రతి ఏటా ఫ్రిబవరి 9వ తేదీని వెట్టి చాకిరీ నిర్మూలన దినోత్సవంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలకు వెట్టి చాకిరీ నిర్మూలనపై అవగాహన కల్పించే లక్ష్యంతో ఈ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# నులిపురుగుల మాత్రలు మింగడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఎదుగుతారు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)
నులిపురుగుల మందులు మింగడం ద్వారా విద్యార్థులు మానసికంగా, శారీరకంగా ఎదుగుతారని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా చెప్పారు. జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవ కార్యక్రమంలో భాగంగా జవహర్ నవోదయ విద్యాలయం ఒంగోలు నందు పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ఆల్బండోజోల్ మాత్రలను నమిలి మింగించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎ తమీమ్ అన్సారీయా మాట్లాడుతూ జాతీయ నులిపురుగులు నిర్మూలన దినోత్సవం ప్రతి ఆరు నెలలకు ఒక్కసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ప్రసుతం ప్రకాశం జిల్లాలో 1-19 సంవత్సరముల వయసుగల పిల్లలు 596751 మంది ఉన్నారు అని మొత్తం ఆల్బండోజోల్ మాత్రలు మొత్తం 6,80,000 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 1-19 సంవత్సరముల వయసుగల పిల్లలు అందరికి




అంగన్వాడీ, ప్రాథమిక, ఉన్నత పాఠశాల, జూనియర్ కలశాలల యందు ఈ మాత్రలను విధిగా మింగించవలెనని తెలిపారు. ఈ మాత్రలు మిగడం వలన పిల్లలు మానసికంగా శారీరకంగా ఎదుగుతారు అని పిల్లలు అన్ని రంగములలో ముందు ఉండి వారి లక్ష్యములను చేరుకుంటారని తెలిపారు. ఈ మాత్రలు వలన రక్తహీనత నివారించవచ్చును అని పోషకాల గ్రాహ్యతను మెరుగు పరుస్తుంది అని పిల్లలకు తెలిపారు. నులిపురుగులు సోకిన పిల్లలు, కిశోర బాలలు అనేక ప్రమాదకరమైన ఆరోగ్యసమస్యలను ఎదుర్కొంటారన్నారు. రక్తహీనత, ఆకలి మందగించడం, నీరసంగా ఉండడం, ఆందోళనకరంగా ఉండడం, తరచు కడుపునొప్పి, వాంతులు, విరోచనాలు అవుతువుండడం, బరువు తగ్గడం సంభవిస్తూ ఉంటాయన్నారు. ఈ నులిపురుగులు నివారించుటకు ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశ్రుభ్రతను పాటించాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మలవిసర్జన చేయరాదని, మరుగుదొడ్లను తప్పకుండా వినియోగించుకోవాలని తెలిపారు. భోజనానికి ముందు, మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులు శ్రుభ్రంగా సబ్బుతో కడుక్కోవాలని తెలిపారు. జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలను మిగడం వలన పిల్లల్లో చదువు పట్ల ఏకాగ్రత, చదువుకొనే సామర్థ్యం అభివృద్ధి చెందుతుందన్నారు. తిన్న ఆహారము వంటబట్టి పోషక ఆహార విలువలనను పెంపాదించు కోవచ్చని తెలిపారు. పోషక ఆహార

4




# మేట్‌ల విషయంలో కుల, రాజకీయ రంగు

- పులుముతున్న మండల అధికారి - నియంతలా వ్యవహరిస్తున్న ఎంపిడిఓ
- నేను చెప్పిందే చట్టం...నేను చేసిందే న్యాయం అంటున్న వైనం
- పార్టీలకతీతంగా పనులు చేయాలంటున్న కూటమి ప్రభుత్వం
- టీడీపీ వారికే పనులు చేస్తానంటున్న ఎంపిడిఓ

(షణ్ముఖ వెలుగు, పుల్లలచెరువు, ఫిబ్రవరి 10)
పుల్లలచెరువు మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకంలో మేట్‌ల విషయంలో మండల అభివృద్ధి అధికారి రాజకీయ, కులాల రంగు పులుముతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అధికార పార్టీ కార్యకర్తలే మేట్‌లుగా కొనసాగే విధంగా మండల అధికారి వ్యవహరిస్తున్న తీరును చూసి పుల్లలచెరువు మండల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. పుల్లలచెరువు మండలంలో అధికారి పార్టీ తరపున కార్యకర్తలు తప్ప ఇతర పార్టీల వారికి సంబందించిన వారెవరూ ఉపాధి హామీ పథకంలో మేట్‌గా కొనసాగుకూడదనే వాదన బలంగా వినిపిస్తున్నాడాయన. ఓ వైపు కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులందరికీ న్యాయం చేయాలని చెబుతున్నా ఎంపిడిఓ మాత్రం పచ్చకండువా వేసుకున్న వారికే ఉద్యోగాలు అంటూ ఖరాఖండిగా చెబుతున్నారు. అందుకు అనుగుణంగానే మండల అధికారులు, కంప్యూటర్ ఆపరేటర్లు పనిచేస్తున్నట్లు తెలుస్తుంది. శ్రమ శక్తి గ్రూప్‌లను సమకూర్చటానికి వైఎస్ఆర్ పార్టీకి సంబంధించిన వారికి గ్రూప్‌లు చేయొద్దు అని అధికారులకు హుకుం జారీ చేశారని ప్రజలు విమర్శిస్తున్నారు. వైయస్ఆర్ పార్టీకి అనుకూలంగా ఉన్న వారెవ్వరికీ మేట్‌లుగా నియమించొద్దని కిందిస్థాయి సిబ్బందికి ఉత్తర్వులు జారీ చేశారు. పని మొదలు కాకుండానే ఇలా ఉంటే పని మొదలైన తరువాత సమానంగా కూలీలకు వేతనాలు చెల్లిస్తారా లేదా అనే అనుమానాలు లేక పోలేదు. గ్రూప్ క్రియేట్ చేయటంలో (తరువాయి 4లో...)

4

# కల్తీ పశువుల దాణా పట్టుకున్న అధికారులు

## 900 బస్తాలు సీజ్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)
జిల్లా, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమేంట్ ఎస్పీ కె శ్రీనివాసరావుకి రాబడిన సమాచారం ప్రకారం, వారి ఆదేశాల మేరకు ముండ్లమూరు మండలంలోని వేంపాడు గ్రామం నందు, వెంకటేశ్వర రైస్ అండ్ ఫ్లోర్ మిల్ నందు ఎటువంటి అనుమతులు లేకుండా కల్తీ పశువుల దాణా(తవుడు) తయారీ చేస్తున్నారు అనే సమాచారముతో విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్సుమేంట్ డిపార్టుమెంటు వారి ఆధ్వర్యములో, పశు సంవర్ధక శాఖ, తూనికలు కొలతలు, లేబర్ డిపార్టుమెంటు వారితో కలసి గోడౌన్ లో తనిఖీ చేపట్టారు. పశు సంవర్ధక శాఖ వారు దాణా శాంపుల్స్‌ను సేకరించి వీబీఆర్ఐ విజయవాడ ల్యాబ్‌కి పంపించడం జరిగింది. గోడౌన్‌లో ఉన్న సుమారు 900 బస్తాలను (ఒక బస్తా 50 కేజీ) సీజ్ చేయడమైనది. తూనికలు కొలతల డిపార్టుమెంటు వారు ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్ లేనందున వేయింగ్ మెషీన్‌ను సీజ్ చేసి తదుపరి చర్యల నిమిత్తం వారి కార్యాలయానికి పంపడం జరిగింది. లేబర్ డిపార్టుమెంటు వారు లేబర్‌కి సంబంధించి కనీస వేతనం ఇవ్వడం లేదని , సంస్థ కు సంబంధించిన రికార్డ్లు ఏమి లేకపోవుట గుర్తించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

4

# మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 10)
మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా పొదిలిలో ఈ నెల 18వ తేదీ నుండి వచ్చేనెల 3 వరకు శ్రీ పార్వతీ సమేత నిర్మామహేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు నూతన ఆలయ కార్యనిర్వాహణాధికారి నర్రా నారాయణరెడ్డి తెలిపారు. సోమవారం స్థానిక శ్రీ పార్వతి దేవి సమేత నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈ నెల 26వ తేదిన శివరాత్రి పర్వదిన సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. అత్యంత వైభవంగా జరిగే రథ మహోత్సవానికి సంబంధించి ఏర్పాట్లకు కొబ్బరికాయ కొట్టి మరమ్మత్తులకు శ్రీకారం చుట్టారు. దేవస్థానంలో సమస్యలు తెలుసుకొని త్వరలో పరిష్క ఉంచేందుకు కృషి చేస్తానన్నారు. 27 వ తేదీన జరిగే రథోత్సవం సందర్భంగా భక్తులు భారీగా పాల్గొంటున్న దృష్ట్యా పోలీసుల సహకారంతో పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు (తరువాయి 4లో...)

## నూతన బాధ్యతలు చేపట్టిన ఈఓ నర్రా నారాయణరెడ్డి



# మహా శివరాత్రి వేడుకలు వైభవంగా నిర్వహిస్తాం



కలగకుండా తగిన చర్యలు తీసుకుంటామన్నారు. మహాశివరాత్రి పర్వదినం ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో శివాలయం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ సామంతపూడి నాగేశ్వరరావు, ఆలయ గాలిగోపురం నిర్మాణ దాత మాకినేని వెంకట రమణయ్య, మాజీ జెడ్పిటిసి కాటూరి వెంకట నారాయణ బాబు, పలువురు ఉభయ దాతలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం మీడియా ప్రతినిధులను స్వయంగా స్వామి వారి ఆలయంలోకి తీసుకువెళ్ళి ప్రత్యేక పూజలు చేయించి అనంతరం వారిని శాలువాలతో ఘనంగా సత్కరించారు.





# నీళ్ల కోసం ప్రతిసారి కార్యాలయాల చుట్టూ తిరగాలా?



ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీవాసులు ఏఈకు తమ ఆవేదనను తెలిజేశారు. తమకు నీటి సమస్య ఉందని పంచాయతీ సెక్రెటరీకి చెబుతున్నప్పటికీ సరిగ్గా స్పందించడం లేదని, అసలు మీ కాలనీ మా పంచాయతీ లిస్టులో లేదని చెప్తున్నారని వాపోయారు. ట్యాంకర్ వాళ్ళు వస్తే పట్టుకుంటే పట్టుకోండి లేకపోతే లేదు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని అమర్యాదగా మాట్లాడుతున్నారని మహిళలు తమ బాధను ఆయనకు తెలిపారు.

# కల్తీ పశువుల దాణా పట్టుకున్న అధికారులు



# వెట్టి చాకిరీ నిర్మూలనకు మనందరం కృషి చేయాలి

అలాగే, జిల్లాలో వెట్టి చాకిరీకి ఆస్కారం ఉన్న ప్రాంతాల్లోని ప్రజలకు అవగాహన కల్పించడం కోసం ప్రత్యేకంగా ఒక ప్రచార వాహనం కూడా ఏర్పాటు చేశామన్నారు. వెట్టి చాకిరీ చట్టప్రకారం నేరం అన్నారు. దీనిని ఎవ్వరూ ప్రోత్సహించరాదని కలెక్టర్ పిలుపునిచ్చారు. వెట్టి చాకిరీ నిర్మూలనకు తమ వంతు బాధ్యతగా కృషి చేస్తామని ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారితో కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ గాయత్రీ దేవి, డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, డిఈఓ కిరణ్ కుమార్, డిఎస్ఓ పద్మశ్రీ, డిసిపిఓ దినేష్ కుమార్, ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ప్రియాంక, శ్యామ్, సార్డ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి సునీల్ కుమార్, ఇతర అధికారులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.







# మేట్ల విషయంలో కుల, రాజకీయ రంగు

రాజకీయం చేస్తున్నారంటే రాను రానూ మండలంలో ఎన్నీ ఘోరాలు జరుగుతాయో అని విమర్శకులు విమర్శిస్తున్నారు. అధికారపార్టీ కార్యకర్తలకే పనికి వెళ్ళేలా చేస్తున్నారు. ఇప్పుడు మండలంలోని కొన్ని గ్రామ పంచాయితీలలో ఉపాధి హామీ పనులు చేస్తున్న వారు కూడా అధికార పార్టీ తరపున కార్యకర్తలే. మండలంలో వారు తప్ప మిగిలిన పార్టీలకు చెందిన ప్రజలు సంగతేంటి అని ఆయా గ్రామాలకు చెందిన ప్రజలు ప్రశ్నిస్తున్నారు. దీంతో పాటు కులాల పేరుతో కూడా ఆయన రాజకీయం చేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒక మండల అధికారే కుల బేధం చూపిస్తుంటే, ఇక రాజకీయ నాయకులు ఏ విధంగా ప్రవర్తిస్తారో చూడాలి మరి. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి, కూటమి ప్రభుత్వ పెద్దల మాటలను పెడచెవిన పెడుతున్న ఇలాంటి అధికారి పై జిల్లా అధికారులు చర్యలు తీసుకంటారో లేదో వేచి చూడాల్సిందే....!

# మిరప, పుచ్చ పంటలలో సస్యరక్షణ చర్యలపై శిక్షణ

## ఉద్యానశాఖ అధికారిణి డి సంధ్య



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 10)**

మండలంలోని ఆముదాలపల్లిలో మిరప, పుచ్చ పంటలలో సస్యరక్షణ చర్యల పై రైతు శిక్షణ కార్యక్రమం ఉద్యానశాఖ అధికారిణి డి. సంధ్య ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్య క్రమానికి సబ్జెక్ట్ మేటర్ స్పెషలిస్తే టి వెంకటేశ్వరరెడ్డి, కెవికె దర్శి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమగ్ర యాజమాన్య పద్దతులు, తెగుళ్ళ వివారణ, పురుగు మందుల వినియోగంలో జగ్రత్తలు వివరించారు. తరువాత తోటలు పరిశీలించి మిరపలో దోమ, తామర పురుగుల ఉధృతి ఎక్కువగా ఉండడం గమనించారు. తెల్లదోమ నివారణకి స్పినెటోరామ్ లేదా ఫిప్రొనిల్ లేదా బ్రోఫ్లానిలైడ్ మందలు మార్చి మార్చి పిచికారి చేయాలని సూచించారు . రైతులు ఒక పురుగు మందు తరువాత కచ్చితంగా ది19:19:19 లేదా నానో మూరియ, 13:0:45 యూరియ అగ్రో మాక్స్ రోజు మార్చి రోజు ఇవ్వాలని సూచించారు. పుచ్చలో లీఫ్ మైనర్ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ ం ఫిప్రోనిల్ 2 మి. లీ లీటరు నీటికి, ఆంత్రాక్లోజ్ తెగులు నివారణకు హెక్సా కొనాజోల్ లేదా అజక్సిస్రోబిన్ లేదా టెబ్యుకొనజోల్ం ట్రైఫ్లాక్సీ స్ట్రోబీన్ 3 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఉద్యాన అధికారిని సంధ్య మాట్లాడుతూ ఫార్మర్ చాట్ యాప్ ను గురించి వివరించి, ప్రతి ఒక్క రైతు తమ ఫోన్ లో ఈ యాప్‌ని ఇన్స్టాల్ చేసుకుని తమ పొలాల్లోని పంటలో పురుగులు, తెగుళ్లు ఫోటో తీసి యాప్‌కి అందించినట్లయితే తెగులు లక్షణాలు, ఆ తెగులకు సంబంధించి నా సస్యరక్షణ చర్యల గురించి పూర్తిగా తెలియజేస్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చిరుమళ్ళ శ్రీనివాసులు, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకురాలు నర్మదా, రైతులు పాల్గొన్నారు.







# నులిపురుగుల మాత్రలు మింగడం ద్వారా మానసికంగా, శారీరకంగా ఎదుగుతారు









లోపాలను నివారించవచ్చున్నారు. ఈ సందర్భంగా స్కూల్ పిలల్లచే చేతులు శుభ్రంగా కడుక్కునే పద్ధతులను అందరికి తెలిసే విధంగా ప్రదర్శించారు. ఈ రోజు అనివార్య కారణములు వలన ఆల్బెండోజోల్ మాత్రలు మింగలేని పిల్లలకు ఫిబ్రవరి 17 వ తేదీన జరిగే మాప్ అప్ రోజున ఆల్బెండోజోల్ మాత్రలు మిగించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రములో నగర మేయర్ గంగాడ సుజాత, ఆర్ఐఓ సైమన్ విక్టర్, జిల్లా విద్యాశాఖాధికారి ఏ కిరణ్ కుమార్, స్కూల్ ప్రిన్సిపాల్ వి.కె గీతాలక్ష్మి, డాక్టర్ పద్మజ, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ ఖాసీం, డాక్టర్ ప్రీతమ్, మాస్ మీడియా అధికారి డి శ్రీనివాసులు, ఆర్బిఎస్కె, స్కూల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## సెగ్గం శ్రీనివాసరావుకి పుట్టినరోజు శుభాకాంక్షలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)

బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసరావుకి బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డి శివాజీ యాదవ్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని, బిజెపి పార్టీని, జిల్లా నాయకత్వాన్ని బలోపేతం చేసి, ఇంకా ఉన్నతమైన పదవులు అందిపుచ్చుకోవాలని ఆకాంక్షించారు.

## దళిత మహిళ పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి

### దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)

వేటపాలెం పంచాయతీలోని బసవనగరంకు చెందిన తమలపాకుల అనిత అనే దళిత మహిళపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని దళిత హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు చప్పిడి రవిశంకర్ డిమాండ్ చేశారు. బాధిత మహిళతో కలిసి ఒంగోలులోని అంబేద్కర్ గ్రంథాలయం వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ పొలంలో కూలి పని చేసుకుంటున్న అనితను అదే ప్రాంతానికి చెందిన శివారెడ్డి, పిచ్చిరెడ్డి, లక్ష్మణ్ దాడి చేశారన్నారు. బాధితురాలు అక్కడి పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేస్తే పట్టించు కోలేదని, బాపట్లలో జరిగే స్పందన లో విన్నవించుకోవడం, అక్కడి ఎస్పీని కలిసి వేడుకుంటే కేసు నమోదు చేసి, తర్వాత దానిని నిరుగార్చారని తెలిపారు. దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకొని, బాధిత మహిళకు న్యాయం చేయాలని చప్పిడి రవిశంకర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు జిలానీ, దళిత హక్కుల పోరాట సంఘం నాయకులు యోహాను, తిమోతి, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానం ఉన్న వాహనాలు, వ్యక్తుల సమాచారం ఇవ్వాలి

### ఎస్ఐ జి కోటయ్య

(షణ్ముఖ వెలుగు, పీసీపల్లి, ఫిబ్రవరి 10)

అనుమానం ఉన్న వాహనాలు, వ్యక్తుల సమాచారం ఇవ్వాలని పీసీపల్లి ఎస్ఐ జి కోటయ్య కోరారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కనిగిరి సబ్ డివిజనల్ అధికారి, సర్కిల్ ఇన్స్పెక్టర్ సూచనలతో పెద్ద చెర్లోపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని 18 పంచాయతీలు, 42 హెమ్లాట్ గ్రామాల పరిధిలో గత రెండు నెలల కాలంలో నేరాల నియంత్రణలో భాగంగా, కొత్త కొత్త నేరాలను కనుగొనటానికి టెక్నాలజీని అడాప్ట్ చేసుకోవడంలో భాగంగా సుమారు 58 సీసీ కెమెరాలు మండల పరిధిలో స్థానిక ప్రజల సహకారంతో ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా మండలంలోకి వచ్చి వెళ్లే రహదారులైన పాలేటి గంగమ్మ దేవాలయం, పెద్ద అలవలపాడు, బట్టుపల్లి, తలకొండపాడు, పీసీ పల్లి, పెద్ద ఇర్లపాడు, గుంటుపల్లి, లక్ష్మక్క పల్లి మరియు గుంటూరు లింగన్నపాలెం గ్రామాల్లో హై రేజల్యూషన్ సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మండల పరిధిలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటూ మీకు ఏదైనా వ్యక్తులు గాని, వాహనాలపై గాని, అనుమానం ఉన్నట్లయితే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని ఎస్ఐ జి కోటయ్య విజ్ఞప్తి చేశారు.





# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపు నుంచి పూర్తి సహకారం

### స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

### గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డంపింగ్ యార్డ్ కష్టాలు

### ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 10)

కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో గత ప్రభుత్వ పాలకులు 26 వేల టన్నుల చెత్తని వదిలి వెళ్లారు. కందుకూరుకి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ తరపు నుంచి పూర్తి సహకారం ఉంటుందని కొమ్మారెడ్డి పట్టాభి రామ్ అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డంపింగ్ యార్డ్ కష్టాలు వచ్చాయని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. ఫిబ్రవరి 15వ తేదీన శనివారం కందుకూరులో జరగబోతున్నటువంటి స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు అవుతున్నారని,స్వచ్ఛ కందుకూరుకి ఆయన శ్రీకారం చుట్టబోతున్నారని స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మా రెడ్డి పట్టాభిరాం స్పష్టం చేశారు. స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు కోరిక మేరకు కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో ఉన్న డంపింగ్ యార్డ్ తో పాటు దూబగుంట గ్రామ సమీపాన ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ నీ టీడీపీ సీనియర్ నాయకులు దివి శివరాం, ఉన్నతాధికారులతో కలిసి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సందర్శించారు. అనంతరం పట్టాభిరామ్ మాట్లాడుతూ అలాగే ఫిబ్రవరి 15న జరగబోతున్నటువంటి స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం రోజున ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వచ్ఛ కందుకూరు కార్యక్రమానికి ఇక్కడి నుంచే శ్రీకారం చుట్టబోతున్నారనీ ఆరోజున రాష్ట్రంలో ఉన్న ప్రజా ప్రతినిధులు,అధికారులు అంతా స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొంటారనీ పట్టాభిరామ్ తెలిపారు. కందుకూరు పట్టణ పారిశుధ్య నిర్వహణలో ఉన్న ప్రధాన సమస్యలపై ఈ రోజు ఇక్కడి స్థానిక శాసనసభ్యులతో కలిసి ఉన్నతాధికారులతో చర్చించడం జరిగిందని తెలిపారు. గత పాలకులు కందుకూరు పట్టణాన్ని ఎంత నిర్లక్ష్యం చేశారో చూస్తేనే తెలుస్తుందనీ పట్టాభి మండిపడ్డారు. 26 వేల టన్నుల చెత్త ఉన్న డంపింగ్ యార్డ్ నీ కందుకూరులోనే జనావాసాలు ఉన్న చోట ఏర్పాటు చేయడం బాధాకరమని ,వంద రోజుల్లోనే ఈ డంపింగ్ యార్డ్ నీ ఖాళీ చేసి ఆ ప్రదేశాన్ని పచ్చని పబ్లిక్ పార్క్ గా మార్చి ఇక్కడి ప్రజలకి అందిస్తామని పట్టాభి రామ్ స్పష్టం చేశారు. మార్చి ఒకటవ తేదీ నుంచి కందుకూరు నగరం లో ప్రతి రోజూ వచ్చే 25 టన్నుల చెత్తని తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి దూబగుంటలో ఏర్పాటు చేసిన వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ కి తరలిస్తామని ఇక నుంచి ప్రాసెసింగ్ యూనిట్స్ తప్ప డంపింగ్ యార్డ్ సమస్య ఉండదని, రాష్ట్రంలో డంపింగ్ యార్డ్ లేకుండా చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పట్టాభి తెలిపారు..ఐటీసీ వారు ఇక్కడి ప్రజలకి తడి చెత్త,పొడి చెత్త పై అవగాహన కల్పించడమే కాకుండా దగ్గరుండి ప్రాసెసింగ్ కూడా చేయిస్తారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారు మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వల్లే డంపింగ్ యార్డ్ ఈ దుస్థితిలో ఉందని, గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా డంపింగ్ యార్డ్ ను ఇక్కడి నుంచి తరలించి సుదూర ఏర్పాటు ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని తెలిపారు. పట్టణంలోని దూబగుంట గ్రామం వద్ద వేస్ట్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.. పట్టణ ప్రజలందరూ తడి మరియు పోడి చెత్తను వేరు చేసి పారిశుద్ధ కార్మికులకు అందజేయాలని ప్రజలకు సూచించారు. కందుకూరు పట్టణాన్ని స్వచ్ఛ కందుకూరు గా తీర్చిదిద్దడానికి ఎమ్మెల్యేగా తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ తిరుమణి పూజ, కందుకూరు మునిసిపల్ కమీషనర్ కొర్రపాటి అనూష, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.





## జిల్లా కేంద్ర గ్రంథాలయంలో హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బి భరణి కుమార్, వెల్‌నెస్ కోచ్, వారి సిబ్బంది గ్రంథాలయంనకు వచ్చిన పాఠకులకు ఫ్రీ బాడీ ఫ్యాట్, బియంఐ చెకప్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా బి భరణి కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం ఒంగోలు లో లైఫ్ స్టైల్ డే అనే ప్రోగ్రాం జరుగుతుంది. ఈ లైఫ్ స్టైల్ డే ప్రోగ్రాం ముఖ్య ఉద్దేశం ఏంటంటే ఈ రోజు ఉన్న ప్రస్తుత పరిస్థితిలో ప్రజలు ఎలాంటి ప్రాబ్లమ్స్ ఎదుర్కుంటున్నారు? బరువు ఎందుకు పెరుగుతున్నారు. బిపి, షుగర్, గ్యాస్ ట్రబుల్, థైరాయిడ్‌లు అనే వ్యాధులు రావటానికి కారణం ఏంటి? అసలు మనం తీసుకొనే ఆహారం మరియు మన జీవన విధానంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి అనే దానిమీద ఒక ప్రోగ్రాం ఉంటుందని, దీంట్లో హెర్బల్ లైఫ్ అనే కంపెనీ మనకి మంచి న్యూట్రిషన్ ద్వారా ఎలా సపోర్ట్ చేస్తుంది. అసలు ఈ కంపెనీ ఏంటీ? ఈ ప్రోడక్ట్స్ మనకి ఎలా ఉపయోగపడతాయి. దీని వెనుకాల ఉన్న సైంటిఫిక్ లీడర్షిప్ ఎవరు? న్యూట్రిషన్ ఫుడ్ తీసుకుని లైఫ్ స్టైల్ మార్చుకోవటం వల్ల కొంతమంది వాళ్ళ వాళ్ళ లైఫ్ ని ఎలా లీడ్ చేస్తున్నారు అనే విషయాలు అన్నీ రకాలుగా కూడా రేపు రాబోతున్నాయి. ఈ కార్యక్రమం ఉదయం 8.30 గంటల నుండి 9.30 గంటలవరకు న్యూట్రిషన్ బ్రేక్ ఫాస్ట్ ఉంటుంది. 9.30 నుండి 11.30 ఇన్ఫర్మేషన్ ప్రోగ్రాం ఉంటుందని మీకు గానీ , మీ ఫ్యామిలీ మెంబర్లుకి గానీ ఈ ప్రోగ్రాం హెల్ప్ అవుతుందని తెలిపారు. అనంతరం ఉప గ్రంథ పాలకులు బొమ్మల కోటేశ్వరి మాట్లాడుతూ ఆరోగ్యానికి సంబంధించిన మంచి కార్యక్రమం గ్రంథాలయంలో ఏర్పాటు చేసి, సిబ్బందికి , పాఠకులకు ఉచిత బాడీ ఫ్యాట్ , బియంఐ చెకప్ చేయటం , మన ఆరోగ్యంను ఎలా కాపాడుకోవాలి, మన జీవన విధానం ఎలా మార్పు చేసుకోవాలి అనే విషయాలు హెల్త్ అవేర్నెస్ కార్యక్రమం ద్వారా తెలియజేసినందుకు మంచి కార్యక్రమం గ్రంథాలయంలో ఏర్పాటు చేసినందుకు వెల్నెస్ కోచ్ భరణికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, హెల్త్ అవేర్నెస్ ప్రోగ్రాం సిబ్బంది ఆదిలక్ష్మి, నాగేశ్వరి, పవన్, పాఠకులు పాల్గొన్నారు.




## ఆరోగ్య వంతమైన పిల్లలకు నులిపురుగులు మాత్రలు తప్పనిసరి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఫిబ్రవరి 10)

నులిపురుగుల మాత్రలు వేసుకుని రక్తహీనతకు దూరం కావాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా కనిగిరి పట్టణంలోని కాశిరెడ్డి కాలనీ హైస్కూల్లో ఆరోగ్య సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ విద్యార్థులకు స్వయంగా నులిపురుగుల మాత్రలు వేశారు. ఈ సందర్భంగా చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నులిపురుగులు ప్రమాదకరమని, వాటివల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని నులిపురుగుల నియంత్రణ చాలా కీలకమైన అంశమన్నారు. ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన పిల్లలందరూ తప్పనిసరిగా నులిపురుగు నివారణా మాత్రలు వేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. రోడ్ల పక్కన ఫాస్ట్ ఫుడ్స్, అనారోగ్యమైన చిప్స్ ప్యాకెట్లు, తదితర పదార్థాలను తినకూడదన్నారు. ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆకుకూరలు, వేరుసెనగ, నువ్వులు ఉండలు వంటి పదార్థాలను తీసుకోవాలన్నారు. ఆడపిల్లలు ఎక్కువగా రక్తహీనతతో బాధపడుతుంటారని, వీటికి ప్రధాన కారణం జీర్ణవ్యవస్థలో చేరిన నులిపురుగులు కారణమన్నారు. వాటిని అరికట్టేందుకు నులిపురుగుల మాత్రలను తప్పనిసరిగా వేసుకోవాలన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు, అంగన్వాడీ కేంద్రాల్లో చదువుకుంటున్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ మాత్రలు వేసుకునేలా సంబంధిత శాఖల అధికారులు శ్రద్ధ తీసుకున్నారు. కనుక పిల్లలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్య వంతులుగా ఉండాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం హెల్త్ సెక్రటరీ కే లక్ష్మి, హెడ్ మాస్టర్ నారాయణరెడ్డి, శ్రీనివాసులు, అంగన్వాడీ కార్యకర్త దుర్గ, ఆశా కార్యకర్త పద్మ, సాలమ్మా, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను సమావేశపరచండి

### ఆపస్ వినతి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)

ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కార వేదికైనా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్‌ను ప్రభుత్వం వచ్చి 8 నెలలుగా వస్తున్న ఇంతవరకు సమావేశపరచక పోవడం శోచనీయమని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర పూర్వాధ్యక్షుడు, సంఘటన కార్యదర్శి సిహెచ్. శ్రావణ కుమార్ అన్నారు. నంద్యాల, కర్నూలు జిల్లాలలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పై ఒక్క సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయకపోవడం సరికాదన్నారు ప్రస్తుతం ఉద్యోగులకు రావలసిన ఆర్థిక బకాయిలైన పిఎఫ్ ఏపీజిఎల్ఐ సంపాది సెలవు తదితరు బెనిఫిట్స్ అన్నీ కూడా రావటం లేదని, వాటిని స్ట్రీమ్ లైన్ చేసి వెంటనే వచ్చేటట్లు చూడాలని కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన కరువు భత్యాలను చెల్లించక పోవడం, ఇంతవరకు పిఆర్సి కమిషన్ ఏర్పాటు చేయకపోవడం సరికాదని వెంటనే కరువు భత్యం విడుదల చేసి, 30 శాతం ఐ ఆర్ చెల్లించాలని డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా అధ్యక్షులు విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ బదిలీ విధా విధానాల్లో ప్రభుత్వం చెబుతున్న వాటికి సంఘాలు చెప్తున్న వాటికి పొంతన రావడంలేదని మూడు నాలుగు కిలోమీటర్లు ఉన్న పాఠశాలను కూడా విలీనం చేయాలని చూడడం సరికాదని అన్నారు. రాష్ట్ర సహ కోశాధికారి ఏ.కృష్ణార్జున రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రమోషన్ల ప్రక్రియకు సంబంధించిన ఖాళీలను ప్రకటించాలని, బదిలీల విధివిధానాలను ప్రకటించాలని కోరారు. రెండు జిల్లాలలో ఆపస్ బలోపేతానికి చేస్తున్న కృషిని తెలిపారు. కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎం నాగ స్వామి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం సమస్యలపై స్పందించకపోతే తగిన కార్యాచరణతో ముందుకెళతామని ఉద్యోగ , ఉపాధ్యాయుల ఐక్యతను కూడగట్టి పోరాటాలకు సిద్ధమవుతామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, కర్నూలు నంద్యాల జిల్లా బాధ్యులు రామకృష్ణ, జేవీఆర్ శెట్టి, వెంకటేశ్వర్లు శ్రీపతి, సుధాకర్ మల్లికార్జున్ , జనార్ధన్, తదితరులు పాల్గొన్నారు.



# సీఎం చంద్రబాబు నేతృత్వంలో అభివృద్ధి పరుగులు

## ప్రతి గ్రామం ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు

## రూ.4.50 కోట్ల నిధులతో నూతన బీటీ రోడ్ల శంకుస్థాపన

## కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 10)

ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా పరుగులు పెడుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. వలేటివారిపాలెం మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో లింగపాలెం పంచాయతీలో 167బీ నేషనల్ హైవే నుంచి రోల్లపాడు గ్రామం వరకు 150 లక్షలతో నిర్మిస్తున్న బి.టి రోడ్డు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరావు పాల్గొన్నారు. కొండ సముద్రం కొత్తూరు గ్రామం నుంచి 167 బి నేషనల్ హైవే వరకు 150 లక్షల నిర్మిస్తున్న నూతన బిటి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. పోకూరు గ్రామంలోని శివాలయం వద్ద నుంచి సింగమనేనిపల్లె గ్రామం వరకు నూతనంగా 150 లక్షల నిధులతో నిర్మిస్తున్న బీటీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. ముందుగా ఆ గ్రామాల్లో అభివృద్ధి పనులు శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గారికి ఆయా గ్రామ ప్రజలు పార్టీ నాయకులు ,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గం సర్వతోముఖాభివృద్దే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వ పాలకుల నిర్లక్ష్యంతో రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వానంగా తయారయ్యాయని తమ ప్రభుత్వం వచ్చాక అన్ని రోడ్ల మరమ్మత్తులు, నూతన రోడ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. రహదారులు బాగుంటేనే పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆ దిశగా రహదారుల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు... గత పాలకుల తప్పిదాలతో పరిపాలనలో గాడి తప్పిన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తనకున్న అపార అనుభవంతో రాష్ట్రాన్ని మళ్లీ చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తమ నియోజకవర్గంలో సిమెంట్ రోడ్లు, డ్రైనేజ్ కాలవలు వీధిలైట్లు ఏర్పాటు చేసి ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులు, వలేటివారిపాలెం మండలం పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గొర్రెపాటి మాధవ, పిల్లి వెంకటేశ్వర రెడ్డి, వలేటి నరసింహం, ఘట్టమనేని చెంచురామయ్య, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమల, గొట్టిపాటి హరికృష్ణ, నవులూరి రాజా రమేష్, గురజాల బెంజిమెన్, అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు కూటమి నేతలు పాల్గొన్నారు.







# గౌడ గీత కార్మికుల వైన్ షాప్ లక్కీ డ్రా వాయిదా



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 10)

పట్టణ పరిధిలో గౌడ, గీత కార్మికులకు ఒక వైన్ షాపు ను కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే . ఈ షాపు దరఖాస్తు రుసుం 2 లక్షలు నిర్ణయించి ఫిబ్రవరి 8 దరఖాస్తు స్వీకరణ చివరి తేదీగా ప్రకటించారు.దరఖాస్తు చేసుకున్న వారి పేర్లను ఫిబ్రవరి 10 తేదీ న లక్కీ డ్రా తీస్తామని అధికారులు ప్రకటించారు.అయితే ఉమ్మడి గుంటూరు - కృష్ణ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ అయిన నేపథ్యంలో, లక్కీ డ్రాను తాత్కాలికంగా వాయిదా వేసినట్లు ఎక్సైజ్ సిఐ దేవర శ్రీనివాసరావు తెలిపారు.

# అక్రమ మైనింగ్‌ను ఆపండి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఫిబ్రవరి 10)

అక్రమ మైనింగ్‌ను ఆపి పశుపోషకులను ఆదుకోవాలని బాపట్ల జిల్లా, కొరిసపాడు మండలం, ఎర్రబాలెం గ్రామానికి చెందిన మొరవినేని పవన్ కుమార్ కలెక్టర్‌కి అర్జీ ఇచ్చారు. స్థానిక ఒంగోలు ప్రకాశం భవనంలో గ్రీవెన్స్ సెల్‌లో సోమవారం పవన్ కుమార్ అధికారులను కలిసి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలోని మద్దిపాడు మండలం బూరేపల్లి గ్రామం వద్ద ప్రభుత్వానికి సంబంధించిన కొండ ఒకటి ఉందన్నారు. అక్కడ అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు గతేడాది డిసెంబర్ 16వ తేదీన అధికారులకు అర్జీ ఇచ్చామన్నారు. అదే నెల 23వ తేదీన అధికారులు వచ్చి మైనింగ్ జరిగినట్లుగా గుర్తించి తాత్కాలికమైన నివేదిక ఇచ్చారన్నారు. అయినప్పటికీ అక్రమమ మైనింగ్ యధేచ్ఛగా జరుగుతూనే ఉందన్నారు. జనవరి 27వ తేదీన రెండవసారి జెసికి అర్జీ ఇచ్చామన్నారు. జెసి స్పందించి మైనింగ్ ఎంత జరిగిందో కొలతలు ద్వారా నివేదిక ఇవ్వాలని మైనింగ్ డిడిని ఆదేశించారన్నారు. అయితే ఇప్పటివరకు ఎవరు అక్కడికి వచ్చిన దాఖలాలు లేవు అన్నారు. సమస్య మూడు గ్రామాలకు చెందినదని ఎర్రబాలెం, బూరేపల్లి, అన్నంగి గ్రామాలలోని పశుపోషకులు అక్రమ మైనింగ్ కారణంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. వెంటనే అధికారులు స్పందించి అక్రమ మైనింగ్ ఎంత జరిగిందో కొలతలు ద్వారా తెలుసుకొని అక్రమ మైనింగ్‌కు అడ్డుకట్ట వేయాలని అధికారులను కోరారు.



# అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలంటూ సిపిఐ నగర సమితి అధ్యర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)

ఒంగోలు నగరంలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ, సిపిఐ నగర సమితి అధ్యర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఒంగోలు నగరంలో ఏండ్ల తరపడి పేదల సొంత ఇంటికళ కళగానే ప్రభుత్వాలు, పాలకులు మిగిల్చారన్నారు. ఇతర జిల్లాల నుండి బ్రతుకు దెరువు కోసం వచ్చి ఆటో కార్మికులుగాను, ముఠా కార్మికునిగాను, రకరకాల పనులు చేసుకొని జీవించే పేద వానికి 2 సెంట్లు స్థలము ఇవ్వటానికి పాలకులు, అధికారులు శ్రద్ధచూ పటం లేదని, అగ్ర వర్గాలకు, పెట్టుబడిదారులకు. ప్రభుత్వ భూములు కట్టపెడుతున్నారని, ఈ పాటేకే ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకొని ఉన్న కార్మిక నగర్,దత్తాత్రేయ కాలనీ,సరళ దేవి నగర్ లకు పట్టాలు ఇవ్వాలని, నగరంలో పేదలను గుర్తించి ఇండ్లస్థలాలు ఇవ్వాలని పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చే వరకు సిపిఐ పార్టీ పేదలకోసం పేదలకు అండగా ఉంటుందని ప్రతి లబ్ధిదారులకు ప్రస్తుత గవర్నమెంట్ ఇచ్చిన జీవోల ప్రకారం 2సెంట్ల స్థలం ఇవ్వాలని డిమాండ్ చేసారు. నగర కార్యదర్శి కొత్త కోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తహసీల్దార్ పేదల పక్షాన కాకుండా వ్యాపారుల పక్షాణ ఉంటున్నాడని. పేదల గురించి మాట్లాటం లేదని ఇనాం భూమి పెత్తన దారులకి కట్ట పెడుతూ పేదలను ఇబ్బంది పెడుతున్నారని విధానం మార్చుకొని పేదలకు సహాయ చేసే విధంగా ఉండాలన్నారు. అనంతరం తహసీల్దార్ ధర్నా వద్దకు వచ్చి, పెదల ను గుర్తిస్థామని, గతంలో ఇచ్చినా పట్టాదారులలో అనర్హలను తొలగించి అర్హులైన వారికీ 2సెంట్లు ఇస్తామని వ్యక్తి గత అర్జీలుతీసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ సినీయర్ నాయకులు ఎస్డీ సర్దార్, సలార్, పూలే రయ్య, ప్రమీల, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి ఏర్పాట్ల పై చర్చ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 10)

మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ పార్వతీ సమేతంగా నిర్మ మహేశ్వర స్వామి దేవస్థానం నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కార్యనిర్వహణ అధికారి నర్రా నారాయణరెడ్డిని టీడీపీ



రాష్ట్ర కార్యదర్శి గునుపూడి భాస్కర్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పొదిలి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మీగడ ఓబుల్‌రెడ్డి, మండల తెలుగు యువత అధ్యక్షులు పోపూరి నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు సామి రాజా, వెంకట్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి పండుగ జరుపుకొనుటకు తగిన సూచనలతో ఈవోతో చర్చించారు.

# కొల్లూరుపాడు ఎంపీపీ స్కూల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 10)

మండల పరిధిలోని కొల్లూరుపాడు ఎంపీపీ స్కూల్ నందు సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థులకు కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి రమ్య జ్యోతి పిల్లలకు నులిపురుగులు మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగుల మాత్రలు అంటు వ్యాధులకు చికిత్స చేయడానికి రోగ నిరోధక వ్యవస్థ పెరుగుదలకు ఉపయోగ పడతాయి. ఈ నులి పురుగుల వలన కడుపునొప్పి వాంతులు ,తలనొప్పి, వికారం వంటి సమస్యలు,దద్దుర్లు నిద్రలో ఇబ్బంది వంటి కొన్ని తీవ్రమైన సమస్యలు వస్తాయని, వీటిని నివారించడానికి పిల్లలకు ఆరు నెలలకు ఒకసారి నులిపురుగులు మాత్రలు వేయాలన్నారు. అంతేగాక మీ నివాస స్థలం శుభ్రంగా, మురికి దుమ్ము లేకుండా చూసుకోవాలన్నారు. పిల్లలు తరచుగా నీరు, సబ్బుతో చేతుల శుభ్రంగా కడుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ఎండి అల్తాఫ్, ఎం ఎల్ హెచ్ పి నగేష్, ఎఎన్ఎం పి సులోచన, ఆశ వర్కర్ తులసి, ఉపాధ్యాయులు భాస్కర్‌రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో నులిపురుగుల నివారణ దినోత్సవ కార్యక్రమం

## సీడీపీవో టి అరుణ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 10)

మండల కేంద్రమైన ఉలవపాడు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ టి. అరుణ ఆధ్వర్యంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం రోజున ఉలవపాడు అన్ని అంగన్వాడి కేంద్రాల్లో నులి పురుగుల మాత్రలు ఇవ్వడం జరిగింది ఉలవపాడు-2 అంగన్వాడి కేంద్రంలో పిల్లలకి సిడిపిఓ ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నులిపురుగులు మాత్రలు నివారణ మందులను ఉపయోగించి పిల్లల శరీరం నుండి పరానా జీవి పురుగులను తొలగిస్తుంది. ముఖ్యంగా పారిశుద్ధ్యం సరిగ్గా లేని ప్రాంతాల్లో అభివృద్ధి చెందని రోధక నిరోధక వ్యవస్థలు పిల్లలు ఇన్ఫెక్షన్ బారిన పడుతున్నారు. పిల్లలకు కనీసం 6 నెలలకు ఒకసారి అయినా నులి పురుగుల మందులు వేయించాలి. నులిపురుగుల నివారణ మందులను పిల్లలకు వారి వయసును బట్టి మాత్రలు లేదా సిరప్ రూపంలో ఇవ్వవచ్చు.ఈ పురుగులు కలుషితమైన ఆహారం లేదా నీరు కలుషితమైన నేల ఉ పరీతలలో సంపర్కం ద్వారా వ్యాప్తి చెందు తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ కె .అంజమ్మ, అంగన్వాడీ కార్యకర్త యం పద్మ, ఆశ వర్కర్ కె. జయలక్ష్మి పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే కందుల

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 10)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని 10వ వార్డుకు చెందిన సయ్యద్ సత్తార్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద రూ.4,50,609 చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ నిరుపేదల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రత్యేక దృష్టిసారిస్తున్నారని చెప్పారు.



వెలుగు
ePaper
www.shanmukhavelugu.com


# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)
ఎమ్మెల్యే నివాసం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాబడిన ఆర్థిక సహాయ చెక్కులను సోమవారం లబ్దిదారులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు అందజేశారు. ఈ సందర్భముగా ఒంగోలు ఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ ఆరోగ్య కారణాల రీత్యా ఆసుపత్రిలలో వైద్య సహాయం పొంది వైద్య ఖర్చులు భారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్న వారికి కొంత ఊరటగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు లబ్దిదారులకు కొంత మేర ఆర్ధిక సహాయం మంజురు చేయడం జరుగుతోందని, అందులో భాగంగా సోమవారం నియోజకవర్గంలో 13 మందికి 17 లక్షల 56 వేల రూపాయల ఆర్దిక సహాయం చెక్కుల రూపంలో లబ్దిదారులకు పంపిణి చేయడం జరిగిందని తెలిపారు.

# మాల మహానాడు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గుడిపూడి యేసురత్నం



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 10)
నూజెండ్ల మండలం దాట్లవారిపాలెం గ్రామానికి చెందిన గుడిపూడి ఏసురత్నంను మాల మహానాడు పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించబడ్డారు. ఈ నియామకాన్ని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గోదా జాన్ పాల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏసురత్నం మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మాల మహానాడు సంఘం అభివృద్ధికి, దళిత వర్గాల సంక్షేమానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిర్మానుష్యంగా ఎస్సీ వసతి గృహం కలెక్టర్‌కు ఫిర్యాదు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 10)
అర్ధవీడు మండలం యాచవరం గ్రామంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ఎస్సీ వసతి గృహంలో చదువుకుంటున్న ఎస్సీ పిల్లలకు వార్డెన్ సరిగా తిండి పెట్టక కడుపు మాడ్చుతున్నారని అందువలన పిల్లలు వసతి గృహంలో ఉండకుండా ఇండ్లకు వెళుతున్నట్లు చేస్తున్నారని వసతి గృహం వార్డెన్ , వర్కర్స్ పిల్లల ఇండ్ల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించుకొని ప్రభుత్వం నుండి వచ్చే సరుకులు బియ్యం అమ్ముకొని దొంగ బిల్లులు చేసుకుని సంపాదించుకుంటూ ఎస్సీ పిల్లలకు అన్యాయం చేస్తున్నారని ఈ విషయం మీద పలు దినపత్రికలు వార్తలు వేశాయని, మీరు విచారణ జరిపి ఆ వసతిగృహం వార్డెన్‌పై, వర్కర్స్‌పై తగిన చర్యలు తీసుకోవాలని షెడ్యూల్ కులాల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు కలెక్టర్ తమీమ్ అన్సారీయాకి ఫిర్యాదు చేశారు.



# బాధితులకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్

## పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ కార్యక్రమంకు 69 ఫిర్యాదులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 10)
ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ, పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టమ్) సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో పలు ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజలు వారి ఫిర్యాదుల గురించి జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. ఎస్పీ ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. అందిన ఆయా ఫిర్యాదులపై జిల్లా ఎస్పీ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్లో మాట్లాడి వెంటనే చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు త్వరితగతిన న్యాయం అందించేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త, అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా ఫిర్యాదులు వచ్చాయన్నారు.

**ఈ కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....** ఆన్లైన్లో ఒక యాప్ ద్వారా 30% ఆదాయం ఆశ చూపక ఒంగోలు, బాలాజీ నగరం చెందిన ఒక వ్యక్తి సదరు యాప్ ద్వారా వారు ఇచ్చిన యూపీఐ మరియు అకౌంట్లో ద్వారా విడతల వారీగా రూ.11,80,000 కొట్టించుకోని మరలా కొంత డబ్బులు జమ చేస్తే మొత్తం డబ్బులు తిరిగి చెల్లిస్తామని సైబర్ యాప్ ద్వారా మోసం చేశాడని ఓ బాధితుడు ఫిర్యాదు. అదేవిధంగా చీటి పాట పేరుతో తన వద్ద నుండి కురిచేడుకు చెందిన ఒక వ్యక్తి నెలకు రెండు చీటి పాటలకు 40 వేల రూపాయలు చొప్పున డబ్బులు కట్టించుకొని, చీటి పాట చివర్లో డబ్బులు అడుగుతుంటే ఇవ్వటం లేదని కురిచేడు గ్రామం, మండలం చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు చేశారు. తక్కువ మొత్తంలో పెట్టుబడులు ఎక్కువ మొత్తంలో ఆదాయాలపేరుతో జరుగుతున్న మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఫేక్ సోషల్ మీడియా ఖాతాలు, యాప్‌లు, వాట్సాప్ గ్రూప్‌లు, టెలిగ్రామ్ ఛానెల్‌లు మరియు కంపెనీ బ్రాండ్‌ను అనుకరించి వెబ్‌సైట్‌లను రూపొందించి ఉంటాయని వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా అనుమానం ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. లేదా హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ సైబర్‌క్రైం.జీవోవి.ఇన్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ సురేష్ బాబు, ఒంగోలు తాలూకా సీఐ అజయ్ కుమార్, ఒంగోలు ట్రాఫిక్ సీఐ పాండు రంగారావు, ఎస్సీ,ఎస్టీ సెల్ సిఐ సుబ్బారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్ఐలు రజియా సుల్తాన్, ప్రభాకర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.






# చాకిచర్ల శ్రీనగర్‌లో అంబేద్కర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 10)
మండల పరిధిలోని చాకిచర్ల శ్రీ శ్రీ నగర్‌లో సోమవారం అంబేద్కర్ అసోసియేషన్ నూతన కమిటీని, గ్రామ పెద్దలు, గ్రామస్థులు సమక్షంలో ఎన్నుకున్నారు. ఈ కమిటీకి నూతన గౌరవ అధ్యక్షులు దన్యాసి శ్రీహరి, అధ్యక్షులు జూటూరీ రాంబాబు, ఉపాధ్యక్షులు సుదర్సి హరికృష్ణ, దన్యాసి నాని, ప్రధాన కార్యదర్శి సుదర్సి సుకుమార్, ట్రెజరర్ జూటూరీ సుబ్బారావు, సహాయ కార్యదర్శులు వేల్చూరి శివకృష్ణ, దన్యాసి మణిరాజ్, సుదర్శి శ్రీకాంత్, తాటితోటి సాయి, పసుమర్తి పాలరాజు, సుదర్సి నాగేంద్రబాబు ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నూతన కమిటీ కొన్ని తీర్మానాలను చేయడం జరిగింది.





చాగచర్ల శ్రీశ్రీ నగర్ ప్రాథమిక పాఠశాలలో మోడల్ స్కూల్ లో కలపటం వెంటనే ఆపాలని, అంగన్వాడి మరియు ఎలిమెంటరీ స్కూల్ పాఠశాలలకు ప్రహరీ గోడలు వెంటనే నిర్మించాలి, శ్రీ శ్రీ నగర్ లో మిగిలిపోయిన సిసి రోడ్స్ వెంటనే పూర్తి చేయాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 99 శాతం మంది విద్యార్థులకు ఆల్ బెండజోల్ మాత్రలు పంపిణీ



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 10)
మండలంలోని ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్ వాడీ, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల పరిధిలోని మొత్తం 3,003 పిల్లలు, విద్యార్థులకు గాను 2973 మందికి ఆల్ బెండజోల్ టాబ్లెట్స్ పంపిణీ చేసి మింగించినట్లు ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎం సుగుణ్ కుమార్ తెలిపారు. సోమవారం మండలంలోని ఉన్నగురవాయపాలెం పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసి వారితో మింగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 99% పిల్లలకి పంపిణీ చేసి విజయవంతం చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ స్టాఫ్ లేళ్ళ శ్రీనివాసరెడ్డి, ఏఎన్ఎం పవన కుమారి, ఆషా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కరేడు పీహెచ్‌సీలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



డాక్టర్ కె శ్రీనివాసరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 10)
మండలంలోని కరేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సోమవారం నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా జాతీయ నులిపురుగుల అన్ని ప్రభుత్వ ఎలిమెంటరీ హైస్కూలు జూనియర్ కాలేజీ మరియు ప్రైవేటు పాఠశాల అన్నింటిలో నులిపురుగుల నివారణ మందు ఆల్ బెండజోల్ మాత్రలు విద్యార్థులకు మింగించడం జరిగింది. పిల్లలకు నులిపురుగు లు ఎలా ఉత్పత్తి అవుతాయి వాటి వల్ల కలిగే ఎటువంటి నష్టాలు అవి ఎన్ని రకాలు వివరించడం జరిగినది. ఈ నులిపురుగుల నివారణ కొరకు మాత్రలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని కరేడు వైద్యాధికారులు డాక్టర్ కె. శ్రీనివాసరావు, డాక్టర్ రమ్య జ్యోతి పర్యవేక్షణలో నిర్వహించారు. ప్రతి స్కూల్లో ఆరోగ్య సిబ్బంది మాత్రలు మింగించడం జరిగింది మొత్తం పాఠశాల విద్యార్థులు 5645 మందికి గాను 5539 విద్యార్థులకు మాత్రలు మింగించడం జరిగింది. అలాగే అంగన్వాడి కేంద్రాలలో కూడా మాత్రలు మింగించడం జరిగింది. సోమవారం ఎవరైతే పాఠశాలలకు రాకుండా ఉన్న పిల్లలకు ఫిబ్రవరి 17వ తేదీ వారికి మింగించడం జరుగుతుంది. ఎంపిహెచ్‌ఈఓ లక్ష్మీనారాయణ, పిహెచ్‌ఎన్ సీతారాములు, హెచ్ వి వసంత, సిహెచ్‌ఓలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. కేజీబీవీ ఉలవపాడు హైస్కూలు, జూనియర్ కాలేజీ నందు వైద్యాధికారులు స్వయంగా మాత్రలు మింగించడం జరిగింది.









# వినుకొండ పారిశ్రామికాభివృద్ధిలో కీలకంగా లెదర్‌పార్కు

### చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

### లెదర్ పార్కు భూమి చదును పనులు పర్యవేక్షించిన జీవీ, మక్కెన

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 10)

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన పారిశ్రామికాభివృద్ధిలో భాగంగా వినుకొండలో ఏర్పాటు కాబోతున్న లెదర్ పార్కు ఈ ప్రాంతానికి ఎంతో మేలు చేయనుందని ప్రభుత్వ చీఫ్ విప్, స్థానిక ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం మల్టీ నేషనల్ కంపెనీలతో కొలువుదీరనున్న లెదర్ పార్కు ఇక్కడి పారిశ్రామిక ప్రగతిలో కీలకంగా మారనుందన్నారు. వినుకొండ మండలం వెంకుపాలెం వద్ద లెదర్ పార్కు ఏర్పాటు కాబోతుందని తెలిపారు. సోమవారం అందుకు సంబంధించి కేటాయించిన భూముల్ని ఆయన పరిశీలించారు. వెంకుపాలెం వద్ద సర్వే నెంబర్ 1లో కేటాయించిన 98.20 ఎకరాల రెవెన్యూ పోరంబోకు భూములను మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలసి చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సందర్శించారు. యంత్రాలతో ముమ్మరంగా సాగుతున్న భూముల చదును పనుల్ని పర్యవేక్షించి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడిన చీఫ్ విప్ జీవీ లెదర్ పార్క్‌లో రీబాక్, పుమా, నైక్ వంటి పలు దిగ్గజ సంస్థలు తమ పరిశ్రమలు ఏర్పాటు చేయనున్నాయన్నారు. ఈ పార్కు నిర్మాణం ద్వారా 20 వేల నుంచి 30 వేలమంది చర్మకారులకు ఉపాధి లభించబోతోందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారం, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, తాను ఎంతోకాలంగా ఈ పార్క్ కోసం చేసిన ప్రయత్నాలు ఇలా కార్యరూపం దాల్చుతూ ఉండడం చాలా సంతోషం అందిస్తోన్నట్లు తెలిపారు. చర్మకార వృత్తిదారుల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎప్పటి నుంచో ఈ పార్క్ ఏర్పాటు చేయాలన్న ప్రయత్నాలు ఉన్నా మధ్యలో వైకాపా ప్రభుత్వంలో కనీసం పట్టించుకోలేదన్నారు. లెదర్ పార్క్ వస్తే ఆ వృత్తిలోని యువతకు ఆధునిక, సాంకేతిక శిక్షణ ఇచ్చి నైపుణ్యాలు పెంచే అవకాశం ఉన్నా గత ప్రభుత్వం పట్టించుకోక పోవడం విషాదమని వాపోయారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఆ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబా బు దృష్టి సారించడం, కేంద్రంతో సమన్వయం, సహకారంతో ఇలా లెదర్ పార్క్ స్వప్నం సాకారం అవుతున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.

# కరేడు భూములను ప్రభుత్వం

### భారత్ పెట్రోలియం వారికి కట్టబెట్టేందుకు పెద్ద కుట్ర

### 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 10)

నిత్యం పచ్చని పైర్లతో సస్యశ్యామలంగా ఉన్న కరేడు భూములను ప్రభుత్వం వారు భారత్ పెట్రోలియం వారికి కట్టబెట్టేందుకు పెద్ద కుట్ర జరుగుతుందని 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. చాప కింద నీరు లాగా ప్రభుత్వం వారు భారత పెట్రోలియం వారికి వేల ఎకరాలు కట్టబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారని అలాంటి ప్రయత్నాన్ని వెంటనే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని శ్రీనివాసులు తెలిపారు కందుకూరు నియోజకవర్గంలో అతి పెద్ద మేజర్ పంచాయతీ 16 కాలనీలతో సుమారు 11,500 ఓటింగ్ తో నియోజకవర్గ గెలుపోటముల నిర్ణయించేటువంటి శక్తి కలిగిన గ్రామాన్ని విచ్ఛిన్నం చేసే విధంగా ప్రయత్నించటం ఏమిటని ప్రశ్నించారు కొన్ని వేల ఎకరాలలో వేరుశెనగ పంటతో సంవత్సరానికి రెండు పంటలు తీస్తూ లక్షలు సంపాదించుకున్న రైతులకు ప్రభుత్వం ఇచ్చేటువంటి నష్టపరిహారం ఏ మూలకు సరిపోదని అన్నారు అలాగే కూరగాయలు సాగు చేస్తూ రోజూ వేల రూపాయలు సంపాదించుకుంటున్న కుటుంబాలు వీధుల పాలో అవుతాయని అన్నారు ప్రభుత్వం వారు తమ ఆలోచనను ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఆందోళన కార్యక్రమాలు భారీ స్థాయిలో చేయడం జరుగుతుందని ప్రభుత్వానికి శ్రీనివాసులు తెలియజేశారు ముఖ్యంగా భారత్ పెట్రోలియం వారికి ప్రభుత్వం వారు భూమిని కేటాయించాలి అనుకుంటే నిరుపయోగంగా ఉన్నటువంటి వేల ఎకరాల ఫారెస్ట్ భూమిని కేటాయించి రైతుల జోలికి రాకుండా చూడాలని తెలిపారు.

# మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 10)

మండలంలో సోమవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా 15 సచివాలయాల్లో ఉన్న ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ 400 మిల్లి గ్రాముల టాబ్లెట్లు 4891 పిల్లలకు గాను సోమవారం 4827 మంది పిల్లలకు టాబ్లెట్ మింగించారని వైద్య అధికారి డాక్టర్ కృష్ణ చైతన్య తెలిపారు. ఆయన మాట్లాడుతూ నులి పురుగులనేవి పేగుల నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవులు. ఈ వ్యాధి కారకాన్ని అస్కారియాసిస్ అంటారు , ఇవి పేగుల్లో నుంచి పోషకాలను గ్రహించి అభివృద్ధి చెందే పరాన్న జీవుల ఇవి నెలల్లో గుడ్లు, లార్వాలుగా వృద్ధి చెందుతాయి.వీటి ద్వారా శరీరంలో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో మరిన్ని ఇబ్బందులు తలెత్తుతాయి.





నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనత నియంత్రణ, పోషకాల గ్రాహ్యత ను మెరుగుపర్చే ప్రయోజనాలు కలుగజేస్తుంది. ప్రధానంగా అపరిశుభ్రత వల్ల నులి పురుగులు వ్యాపిస్తాయి , స్కూళ్లలో విద్యార్థులు చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని భోజనానికి ముందు , మూత్ర విసర్జన అనంతరం చేతులు సబ్బుతో కడుక్కోవాలని, అలా చేయటం వల్ల మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవికిరణ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుబ్బారావు, ఆరోగ్య విస్తరణ అధికారి సురేష్ బాబు, సూపర్వైజర్లు శ్రీనివాస్ ,జ్యోతి, సుజాత, అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న ఏఎన్ఎంలు, ఎం ఎల్ హెచ్ లు, ఆశా వర్కర్లు, అన్ని స్కూళ్లలో ఉన్న టీచర్లు, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

# నులి పురుగుల మాత్రల ఉపయోగాల పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 10)

జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శరత్‌చంద్ర ఈ కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ శరత్ చంద్ర మాట్లాడుతూ హ్యాండ్ వాష్ గురించి, నులి పురుగుల మాత్రల ఉపయోగాలు గురించి అవగాహన కలిగించారు. ప్రతి 6 నెలలకి ఒకసారి తప్పనిసరిగా ఈ మాత్రలు తీసుకోవాలని లేక పోతే రక్తహీనత వస్తుందని తెలిపారు. కేజీబీవీలోని మొత్తం 198 మంది పిల్లలకి నులిపురుగులు మాత్రలు మింగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కేజీబీవీ హెడ్ మాస్టర్ అనురాధ, ఏఎన్ఎం విజయ, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.



# వినుకొండలో అగ్నిమాపక కేంద్రం కోసం హోం మంత్రికి ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వినతి

### శ్రీశైలం పర్యటనకు వెళ్తూ వినుకొండలో ఆగిన అనితకు స్వాగతం

### చీఫ్ విప్ జీవీ నివాసంలో అల్పాహారం స్వీకరించిన హోంమంత్రి అనిత

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, ఫిబ్రవరి 10)

వినుకొండకు అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేసి త్వరితగతిన ఏర్పాటు చేయాలని హోంమంత్రి వంగలపూడి అనితకు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. అవసరమైన స్థలం కూడా సిద్ధంగా ఉందని, కావాల్సిన ఏర్పాట్లను వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తానని, హోంశాఖ తరపున త్వరితగతిన అనుమతులు ఇప్పించాలని కోరారు. జీవీ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన హోంమంత్రి అనిత పరిశీలించి త్వరలోనే నిర్ణయం తీసుకుంటామన్నారు. సోమవారం శ్రీశైలం వెళ్తూ మార్గమధ్యంలో వినుకొండలో ఆగిన హోంమంత్రి అనితకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. జీవీ ఆంజనేయులు ఆహ్వానం మేరకు కొత్తపేటలోని ఆయన నివాసానికి వెళ్లారు. జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఆమెకు సాదర స్వాగతం పలికారు. జీవీ ఇంట్లో అల్పాహారం స్వీకరించారు. వంగలపూడి అనితనుఘనంగా సత్కరించి వేంకటేశ్వరస్వామి ప్రతిమను బహూకరించారు. ఈ సందర్భంగా పలు ముఖ్యమైన అంశాలపై చర్చించారు. వినుకొండలో పోలీసులకు కల్పించాల్సిన మౌలిక వసతులు, సౌకర్యాలపై కూడా చర్చకు వచ్చాయి. అనంతరం శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమీక్షించేందుకు హోంమంత్రి అనిత బయలుదేరి వెళ్లారు.







# రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడిని సన్మానించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్




(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఫిబ్రవరి 10)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పొదిలికొండ పల్లెలో చదువుతున్న విద్యార్థులకు పోలీస్ శాఖ వారు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరలక్ష్మి అధ్యక్షత వహించగా, ముఖ్యఅతిథిగా గిద్దలూరు అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కె సురేష్ హాజరై విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు, ర్యాగింగ్, బాల్య వివాహాలు, డ్రగ్స్, సోషల్ మీడియా వల్ల కలిగే నష్టాలు, సైబర్ క్రైమ్ తదితర విషయాలను విద్యార్థులకు వివరించారు.ఈ పాఠశాలలో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయులు డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు ఇటీవలే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు వచ్చిన సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ దుశ్శాలువాతో పిచ్చయ్యను సన్మానించి అభినందించారు. ఈ ప్రాంతం వాసికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం గర్వంగా ఉందన్నారు. అలాగే భవిష్యత్తులో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com